జిల్లా కలెక్టరు వారి కార్యాలయము,
అనంతపురం

ఆర్. సి. నెం.హెచ్1/ 209/2010 తేది: 19.05.2010

## షార్ట్ టెండరు నోటీసు

అనంతపురం జిల్లా నందలి గల అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఫోటో ఓటర్ల జాబితాలు-2010 తయారు చేయవలసినదిగా చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారు అందుకు కావలసిన డిజిటల్ ఫోటో కాపియర్ ద్వారా ఫోటో ఓటర్ల జాబితా తయారీకి, ప్రింటింగుకు తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా ఆదేశములు యిచ్చివున్నారు. అందువలన ఫోటో ఓటర్ల జాబితా ప్రింటింగ్ కొరకు షార్ట్ టెండర్లు కోరడమైనది. షార్ట్ టెండరు వివరములు ఈ క్రింది విధముగా వున్నవి.

| క్రమ సంఖ్య | విషయము | అంచనా వ్యయం | సెక్యూరిటీ డిపాజిట్ | టెండరు షడ్యూల్డ్ ధర రూ. (వాపసు చేయబడుదు.) |
|---|---|---|---|---|
| 1 | ఫోటో ఓటర్ల జాబితా డిజిటల్ కాపియర్ ప్రింట్ | 6,00,000/- | 10,000/- | రూ. 100/- |

**షరతులు:**

- పై ముద్రణ ఎ4 సైజు కాగితంపై (70 GSM) రెండు వైపుల డిజిటల్ ఫోటో కాపియర్ ద్వారా ముద్రించవలయును.
- టెండరు అప్లికేషనుతో పాటు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము రూ. పైన తెలిపిన విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో జిల్లా రెవిన్యూ అధికారి, అనంతపురం గారి పేరిట చెల్లించి జతపరచవలయును.

- టెండరు అప్లికేషన్ జిల్లా రెవిన్యూ అధికారి, అనంతపురం పేరున డి.డి. రూపములో తేది: 22-05.2010 వరకు కార్యాలయము పనివేళలు పొందవచ్చును.
- పూర్తి చేసిన సీల్డ్‌టెండర్లు తేది:22-05-2010 సాయంత్రం గం. 3.00 లుగా జిల్లా రెవెన్యూ అధికారి, అనంతపురం గారికి సమర్పించవలయును అదే రోజు సాయంకాలం 5 గం. రెవిన్యూ భవన్ లో టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున టెండరు దారులు తప్పక హాజరు కావలయునని కోరడమైనది.
- జాబితాలు ప్రింట్ చేసి 26.5.2010 వ తేది లోగా అందజేయవలెను.
- టెండరు అంచనా వ్యయం పెంచుటకు మరియు తగ్గించుటకు క్రింది సంతకం చేసిన అధికారిణి గారికి పూర్తిగా అధికారము కలదు.
- ఫోటో ఓటర్ల జాబితాలు సరఫరా చేయునప్పుడు సంబంధిత యాజమాన్యం వారే తగిన భద్రత, రవాణా ఏర్పాట్లు చేసుకొనవలయును.
- జిల్లా కొనుగోలు కమిటి వారిచే టెండరుదార్లు ఏ కారణం చేతనైన పై కనబరచిన సంబందిత ఫోటో ఓటర్ల జాబితాలు సరఫరా చేయకపోయిన, మధ్యలో నిలుపుదల చేసిన, పూర్తిగా సరఫరా చేయకపోయిన మరియు క్వాలిటి సరిగ్గా లేకపోయిన యెడల వారి సెక్యూరిటీ డిపాజిట్లు వాపసు చేయబడదు.
- శాంపిల్ ఎ4 సైజు 70 GSM పేపరు టెండరు దారుడు తెచ్చి చూపించి శాంపిల్ ఐటమ్‌గా వుంచవలయును.
- ఈ పై విషయములలో ఏవేని వాణిజ్యములు తలెత్తినచో అనంతపురం జిల్లా మునిషిప్ కోర్టులో పరిష్కరించుకొనవచ్చును.

సం.//అనితా రామచంద్రన్,

సంయుక్త కలెక్టరు,

అనంతపురం.